జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





గురువారం, ఏప్రిల్ 30, 2026



### వరి,మొక్కజొన్న కొనుగోళ్లలో పారదర్శకత

# పాటించాలి

-కొనుగోలు చేసిన మొక్కజొన్న భద్రతపై ప్రత్యేక దృష్టి
-రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి
-పంట కొనుగోళ్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** జిల్లాలో కొనసాగుతున్న యాసంగి మొక్కజొన్న, వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో సివిల్ సప్లై అధికారులు,మిల్లర్లతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చే వరి ధాన్య నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలుచేసి ఆలస్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలని,కొనుగోలు చేసిన మొక్కజొన్న సురక్షితంగా నిల్వ చేయడం అత్యంత ముఖ్యమని,ఇందుకోసం మిల్లర్లు తమ పరిధిలో ఉన్న గిడ్డంగులు లేదా ఖాళీ స్థలాలను నిల్వకు అనువుగా అందుబాటులో ఉంచాలని,



### మహిళలు బాలికల భద్రత, డ్రగ్ నిర్మూలన

## ప్రతి ఒక్కరి బాధ్యత



-డ్రగ్స్, బాల్య వివాహలపై యువత అవగాహనా పెంచుకొని చుట్టూ ఉన్న వారిని చైతన్యం చెయ్యాలి.
-డ్రగ్స్ మత్తులో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు.
-నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

# 94.57% ఉత్తీర్ణత

### బాలికలే ముందంజ, మోడల్ పాఠశాలలకు 100% ఫలితాలు



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 29 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మహబూబ్‌నగర్ జిల్లాలో విడుదలైన ఎస్సెస్సీ (పదో తరగతి) ఫలితాలు ఈసారి మెరుగైన స్థాయిలో నమోదయ్యాయి. జిల్లాలో మొత్తం 13,218 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 12,482 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో మొత్తం ఉత్తీర్ణత శాతం 94.57గా నమోదైంది. ఈ ఫలితాల్లో బాలికలు మరోసారి ఆధిక్యం ప్రదర్శించారు. బాలికల ఉత్తీర్ణత శాతం 95.88 కాగా, బాలురది 93.26గా ఉంది. విభాగాల వారీగా చూస్తే మోడల్ పాఠశాలలు మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు 100% ఫలితాలు

## డీజిల్ పెట్రోల్ కొరత

# ఎందుకు?

కొల్లాపూర్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి కొల్లాపూర్ నియోజకవర్గం పట్టణ పరిధిలో ఉన్న ఇండియన్ మరియు ఇతర పెట్రోల్ బంకుల దగ్గర బారులు తీసిన జనాలు ప్రజలను బంకుల దగ్గర భగభగ మండే ఎండలో క్యూలో నిలబెట్టడం పెట్రోల్ బంకుల దగ్గర పడి కాపులు కాస్తున్న జనాలు పెట్రోలు డీజిల్



# డీజిల్ పెట్రోల్ కొరత ఎందుకు?



దొరుకుతాదో లేదో అని ఆందోళనలో జనాలు ఒకరిపై ఒకరు దాడులకు దిగుతున్నారు. కొల్లాపూర్ ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో సామాజిక నాయకులు సోమా భాస్కర్ గౌడ్ నివాసంలో ముఖాముఖి, అనంతరం ప్రజల దగ్గర వస్తున్న సమాధానం మేరకు మేము ఓట్లు వేసి ప్రభుత్వాలను గెలిపిస్తే ప్రభుత్వాలు మమ్ములను ఎండలో నిలబెడుతున్నారు ఇదేనా ప్రజాపాలన ప్రభుత్వము అని ప్రజల పక్షాన సామాజిక నాయకులు సోమా భాస్కర్ గౌడ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పెట్రోల్ డీజిల్ వినియోగదారులు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు, ఒక పక్క అధికార కాంగ్రెస్ ప్రభుత్వం, మరోపక్క ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ. ఇంకొక పక్క బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వానిదే అగ్రస్థానం అని ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు గొప్పలు చెప్పుకుంటారు. గతంలో నోట్ల రద్దుతో బ్యాంకుల వద్ద,కరోనా సమయంలో ఆసుపత్రుల వద్ద,గ్యాస్ కోసం ఏజెన్సీల వద్ద, తాజాగా పెట్రోల్,డీజిల్ కోసం బంకుల వద్ద క్యూలు. మేమేం ఏ తప్పు చేసినావని మమ్ములను ఇలా వాడుకుంటున్నారు అని ప్రభుత్వం పైన ప్రజలు ధ్వజమెత్తారు. ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ క్యూల పరంపర మొదలెట్టింది మిత్రత్వం అంటే ఆ మాత్రం చేయకపోతే ఎలా డీజిల్ పెట్రోల్ కొరతతో గత కొద్ది రోజులుగా రాష్ట్రమంతటా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కొరత ఇరాన్ నుండి సప్లయ్ ఆగిపోవడంతోనో ట్రంప్ ఆజ్ఞ వల్ల రష్యా నుండి మోడీ చమురు కొనుగోలు చేయకపోవడంతోనో దేశంలో చమురు ఉత్పత్తి తగ్గిపోవడంతోనో వచ్చింది.అందుకు మన రాష్ట్రం ప్రయోగశాల అయ్యింది నయారా రిలయన్స్ జియో లాంటి అనేక ఆయిల్ కంపెనీలు సరఫరా నిలిపివేయడంతో పాటుతప్పని సరిగా ముందస్తు చెల్లింపులు చేయాలనిబంకుల్లో వున్న ఆయిల్ పూర్తయిన తర్వాతే డిమాండ్ ఆర్డర్ పెట్టాలని పెట్రోల్ బంకుల యజమానులకు కొత్త నిబంధనలు విధించడంతో ఈ సమస్య మరింత తీవ్రమైంద.ఆయిల్ కంపెనీలకు కేంద్రరాష్ట్ర పాలకుల పట్ల ఎంత క్లారిటీ లేకపోతే మన రాష్ట్రానికి ఆయిల్ సరఫరా సగానికి పైగా తగ్గిస్తారు. నో స్టాక బోర్డులతో పెట్రోల్ బంకులు మూతపడుతుంటే సప్లయ్ ఏ మాత్రం తగ్గించలేదని ఎలాబుకాయించగలుగుతారు. ఏం చేసినా పాలకులు తమ వైపు కన్నెత్తి చూడరనే వారి నమ్మకం విలువ అంత బలమైంది.ఆయిల్ నిల్వలు యథావిధిగా వున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రకటించారు.చమురు కంపెనీలు తమకు సరఫరా చేయాల్సిన ఆయిల్‌లో కేవలం 40 శాతానికి కొద్దిగా అటు ఇటు మాత్రమే కంపెనీలు సప్లయ్ చేస్తున్నాయని పెట్రోల్ బంకుల యజమానులు అంటున్నారు. దీనివల్ల ఈ కాంట్రాక్టు కంపెనీలకు లీటర్ డీజిల్‌పై రూ.18 నుండి రూ.22 తగ్గేది.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన పన్ను ఆదాయం తగ్గిపోయింది.

ప్రస్తుతం ఈ బల్క్ సప్లయ్ ధరలను ఆయిల్ కంపెనీలు పెంచడంతో ఈ కాంట్రాక్టు కంపెనీలన్నీ పెట్రోల్ బంకుల్లో పెద్ద ఎత్తున డీజిల్ కొనుగోలు చేస్తున్నాయి. దీంతో సప్లయ్ గతంలాగే వున్నా ఈ కొత్త డిమాండ్ వల్ల డీజిల్ కొరత ఏర్పడుతుంది.దీనికితోడు సప్లయ్ సగానికి తగ్గిపోతే కొరత మరింత తీవ్రమవుతుంది. నేడు మన రాష్ట్రంలో ఆయిల్ కొరతకు ఇవి ప్రధాన కారణాలు. వీటికి తోడు ముందస్తు చెల్లింపులు చేస్తేనే పెట్రోల్ డీజిల్ సరఫరాచేస్తామనిబంకుల్లో వున్న నిల్వలు పూర్తయిన తర్వాతే కొత్తగా సప్లయ్ చేస్తామంటూ ఆయిల్ కంపెనీలు అకస్మాత్తుగా కొత్త నిబంధనలు పెట్టాయి.ఆ ట్యాంకుల్లోని ఆయిల్ పూర్తిగా వాడితే ట్యాంకులు డ్రై అయిపోయి మరల ట్యాంకు నింపినప్పుడు కొంత భాగం ఆయిల్ వృధా అవుతుంది.ఇది పెట్రోల్ బంకుల యజమానుల మీద అదనపు భారమవుతుంది.అందుకనే ట్యాంకుల్లో కొంత ఆయిల్ వున్నప్పటికీ బంకులుమూసివేస్తున్నారుఇన్ని పరిణామాలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో వీటినిగుర్తించకుండా



నివారణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు ఇప్పుడు హడావుడి చేస్తూ బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్,ఆయిల్ చట్టబద్ధంగా 50 శాతం మన రాష్ట్ర వాటాగా రావాలి. ఆ వాటాను సాధించుకుంటే ఇలాంటి పరిస్థితులు ఎన్నటికీ తలెత్తకుండా నివారించవచ్చు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అందుకు చర్యలు తీసుకోవాలి. అన్ని పక్షాలను కలుపుకుని కేంద్రంపై పోరాడి 50 శాతం వాటాను సాధించుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం ప్రజలకు సౌకర్యం కలుగుతాయి. ప్రస్తుతం ఆయిల్ కంపెనీలు సృష్టించిన కృత్రిమ కొరత వల్లస్కూటర్లు,ఆటోలు,మినీ వాహనాలు,లారీ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆర్టీసీ కొన్ని సర్వీసులను నడపడంలేదనే వార్తలు వస్తున్నాయఈ

రైతులు వాడుతున్న ట్రాక్టర్లుఇతర యంత్రాలకు ఆక్వా ఉత్పత్తులకు,ఫంక్షన్ హాళ్లుఇతర అవసరాలకు ఉపయోగించే జనరేటర్లకు డీజిల్ దొరకడంలేదు.

ఈ పరిస్థితిని ఉపయోగించుకుని కొందరు బ్లాక్‌లో అమ్మకొని లాభపడుతున్నరు

ఆయిల్ కంపెనీలు సరఫరా నిలిపివేయడం వల్లే డీజిల్ కొరత వచ్చిందని స్పష్టంగా కనిపిస్తుంటే ఈ పార్టీలు ఒక్క మాట కూడా ఆ ఆయిల్ కంపెనీల గురించి మాట్లాడడంలేదు.

ఆయిల్ సరఫరాను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు.

### మహిళలు బాలికల భద్రత, డ్రగ్ నిర్మూలన

## ప్రతి ఒక్కరి బాధ్యత

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి

నారాయణపేట: యువత క్రమశిక్షణ తో నడుచుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, అలాగే దేశ భవిష్యత్ ను నిర్ణహించే నేటి యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మహిళలు బాలికల భద్రత డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు బాలల, మహిళల భద్రత మరియు ,డ్రగ్స్, బాల్య వివాహల నిర్మూలన అంశం పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....

సమాజాన్ని పట్టి పిడుస్తున్న డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. మెడికల్ కళాశాలలో ఐసీసీ ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ఒక టీం ఏర్పాటుచేసి అందులో లెక్చరర్స్, విద్యార్థులు సభ్యులుగా ఉండి మెడికల్ కళాశాలలో మత్తుపదార్థాలు ఎవరైనా తీసుకున్న వెంటనే ఎవరికి ఇలాంటి సమాచారం ఉన్న ఈ టీంకు జస్ట్ మెసేజ్ చేస్తే వాళ్లు దగ్గరుండి ఇచ్చిన వారి సమాచారం గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకొని లేదా కౌన్సిలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. మత్తు పదార్థాలు ముందు ఒక అలవాటు గా వాడకం మొదలు అయి అవి దొరకక పోయిన, వినియోగించక పోయిన ఆరోగ్యం క్షినించి అవి లేకపోతే జీవించలేని స్థాయికి వెళ్ళిపోతామనీ, డ్రగ్స్ వల్ల నర్వస్ సిస్టం నాశనం అయి ఆరోగ్యం క్షినిస్తుందని, దేశ భవిష్యత్ ను నిర్ణహించే నేటి యువత అలాంటి వ్యాసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతులలో ఉందని, క్రమశిక్షణ తో ఉండాలని తెలిపారు.

అలాగే మెలికల్ కళాశాల ఆసుపత్రిలో మెడికల్ విధులు నిర్వర్తించే స్టాఫ్ కు సరైన వసతి సెక్యూరిటీ ఉండాలని, వీలు నిర్వర్తించే విధులు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంటే సెక్యూరిటీ ఉంటుందని తెలిపారు. బాలికలు, మహిళల భద్రత పై పోలీస్ శాఖ బాధ్యతని ఎస్పీ తెలిపారు. బాల్యవివాహల వల్ల బాలికలు మంచి భవిష్యత్తు ను కోల్పోవడం తో పాటు అనారోగ్యం పాలు అవుతారని, బాలల సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు బాలలకు పౌష్టిక ఆహారం అందించడం తోపాటు విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు ను నిర్మించుకోవాలని, జీవితంలో సెటిల్ అయ్యాకే పెళ్లి గురించి ఆలోచించాలని అన్నారు. యువత తమ చుట్టూ బాల్యవివాహాలు జరిగితే సామాజిక బాధ్యతగా పోలీస్ వారికీ సమాచారం ఇవ్వడంతో పాటు వాటిని అడ్డుకొని తల్లి తండ్రులను చైతన్యం చెయ్యాలని అన్నారు.

యువత విద్య అంటే ఉద్యోగం, డబ్బు సంపాదించడం ఒక్కటే కాదని తాము చైతన్యం అవుతూ సమాజంను చైతన్య పరచాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, ఆర్ఎంఓ డాక్టర్ రాఘవేందర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సునీత, శిరీష, షి టీమ్, భరోసా టీం, కళాశాల స్టాఫ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## 94.57% ఉత్తీర్ణత

సాధించి అగ్రస్థానంలో నిలిచాయి. కేజీబీవీలు 97.21%, ప్రైవేట్ పాఠశాలలు 98.51%, బీసీ వెల్ఫేర్ పాఠశాలలు 99.59% ఫలితాలు నమోదు చేశాయి. ప్రభుత్వ/జడ్పీ పాఠశాలలు 90.52% ఉత్తీర్ణతతో నిలిచాయి. జిల్లాలో మొత్తం 715 మంది విద్యార్థులు ఫెయిల్ కాగా, 19 మంది గైర్హాజరయ్యారు. కేవలం 2 ఫలితాలు విత్‌హెల్డ్‌గా నమోదయ్యాయి. మొత్తం ఫలితాలను పరిశీలిస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా క్రమంగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని స్పష్టమవుతోంది. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమైనట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

## వరి,మొక్కజొన్న కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలి

నిల్వ సమయంలో తేమ,వర్షం వంటి కారణాల వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతినకుండా రక్షణచర్యలు తీసుకొని అవసరమైన తార్పాలిన్‌లు మరియు భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేసిన పంటను వెంటనే తరలింపు చేసి,నిల్వ ప్రక్రియలను సమన్వయంతో పూర్తి చేయాలనికొనుగోలు కేంద్రాలవద్ద పంట ఎక్కువకాలం నిల్వ ఉండకుండా చర్యలు తీసుకొని రవాణా ఏర్పాట్లు వేగవంతంగా నిర్వహించాలని,రైతుల పంటకు ఎటువంటి నష్టం కలగకుండా అధికారులుఅప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.రైతులుపంటను విక్రయించే సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ,తూకం యంత్రాలు,గన్నీ సంచులు,మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.కొనుగోలు ప్రక్రియలో తేమశాతం,బరువు కొలతలు,నాణ్యత పరీక్షల విషయంలో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని,రైతుల నుంచి ధాన్యం స్వీకరించిన వెంటనే రికార్డులు నమోదు చేసి,చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి,ఎటువంటి నష్టం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కొనుగోలు కేంద్రాల పనితీరుపై పర్యవేక్షణ చేసి,ఎక్కడైనా నిర్లక్ష్యం,అక్రమాలు గుర్తించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు

## బీఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్

**కొల్లాపూర్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గం మండల పట్టణ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లో విద్యార్థుల ఫీజుల పైన పోరాటం చేస్తున్న జిల్లా నాయకుడు డి.శేఖరును ఉదయాన్నే అరెస్టు చేసిన పోలీసులు,రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఫీజులను తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేసేంతవరకు పోరాటం ఆగదు అని

బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడారు. విద్యార్థుల స్కాలర్షిప్ విడుదలయ్యే వరకు పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు స్కాలర్షిప్ అనేది విద్యార్థుల హక్కు అనే దాని కోసం పోరాటం చేస్తామని అన్నారు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లపై ఆధారపడి ఆయా ప్రభుత్వ ప్రవేట్ కళాశాలలో చదువుతున్నారు కాబట్టి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 11 వేయిల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు కాబట్టి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థుల హక్కుల కోసం బీఆర్ఎస్వి



ఎప్పటికీ వెనక్కి తగ్గదు ఇంకా పోరాటం మరింత వసవంతంగా కొనసాగుతుంది అని అన్నారు.

# మళ్లీ మెరిసిన కొప్పునూర్ హాస్టల్ విద్యార్థులు

## - 10వ తరగతిలో 100% విజయం



**చిన్నంబావి,ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్లో ఈ ఏడాది జరిగిన పదవతరగతి పరీక్షల్లో నూటికి నూరుశాతం మంచి ర్యాంకుతో విజయం సాధించి గత సంవత్సరం రికార్డు నిలబెట్టారు.ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా విద్యార్థులందరికి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు.ఇందుకు కృషి చేసిన ట్యూటర్స్,సంబందించిన పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు అన్నారు.రాబోయే విద్యాసంవత్సరంలో కొత్తగా చేరాలనుకునే 3 నుంచి 10 వ తరగతి చదివే విద్యార్థుల పేరెంట్స్ ఈ వేసవి సెలవులలోనే తమ పిల్లల కులం,ఆదాయం సర్టిఫికెట్స్ తహసీల్దార్ కార్యాలయం నుంచి తీసుకొని పెట్టుకోవాలి.వాటితో పాటు ఆధార్,,రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులు,రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ అవసరం అన్నారు.హాస్టల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని వసతులు ఉచితంగా కల్పించబడును.ఇట్టి సదవకాశాన్ని విద్యార్థుల తల్లి,తండ్రులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రవేశ దరఖాస్తులు హాస్టల్లో ఉచితంగా లభిస్తాయని అన్నారు.

# చుక్కయపల్లి మూడో వార్డులో సీసీ రోడ్లు వేశారు

# రోడ్డుకి ఇరువైపులా మట్టి వేయడం మరిచారు



**కొల్లాపూర్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**

చుక్కయపల్లి గ్రామ మూడో వార్డులో కొల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు సిసి రోడ్ల నిర్మాణం కోసం మరియు డ్రైనేజ్ నిర్మాణం కోసం.టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 40 లక్షల రూపాయలు 2024 లో శాంక్షన్ చేయడం జరిగింది . అయితే వాస్తవికంగా వర్కు పట్టుకున్న కాంట్రాక్టర్ కేవలం సిసి రోడ్డు వేశారు కానీ అది కూడా తాత్కాలికంగా కొన్ని కొన్ని చోట్ల సీసీ వేయడం మరిచారు. ఇదిలా ఉంటే డ్రైనేజీకి శాంక్షన్ అయిన డబ్బులు ఇంతవరకు డ్రైనేజీ నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం వహించడం, అంతే కాకుండా సీసీ రోడ్డు వేసి రోడ్డుకు ఇరువైపులా మట్టి వేయడం మరిచారు. సదరు కాంట్రాక్టర్ పెంట్లవెల్లి మండలానికి చెందిన కబీర్ అనే వ్యక్తి ఎందుకంటే అకాల వర్షాలకు ఒక నెల తర్వాత వర్షాకాల ప్రభావం ఉంది కాబట్టి రోడ్డుకు ఇరువైపులా మట్టి వేయనందుకు గుంతల మయంగా ఉండి అక్కడ వర్షపు నీరు నిలువ ఉండడంతో ఇండ్లు పూర్తిగా



దెబ్బతింటాయని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ వివరణ గ్రామ ప్రజలు అందించిన సమాచారం మేరకు, సదరు కాంట్రాక్టర్ ని వెంటనే రోడ్డుకు ఇరువైపులా మట్టి వేయించాలని కాలనీ ప్రజల తరపున కాంట్రాక్టర్ కు కు తెలిపారు.

కేవలం సీసీ రోడ్డు కూడా తాత్కాలిక నిర్మాణం చేసి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా నిర్మాణం చేయకుండా ఆపడం సరైన పద్ధతి కాదని డీకే మాదిగ కాంట్రాక్టర్లు డిమాండ్ చేశారు. ఏది ఏమైనా తక్షణమే కాంట్రాక్టర్ స్పందించి రోడ్డుకు ఇరువైపుల మట్టిని వెంటనే వేయించాలని కాలనీ ప్రజల తరపున కోరారు. లేనియెడల గ్రామ యువకుల సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ సదర్ కాంట్రాక్టర్ కబీర్కి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మంత్రి వెంటనే ఈ విషయంపై స్పందించి కాంట్రాక్టర్తో మాట్లాడి మట్టి వేయించాలని గ్రామ ప్రజలు కోరడమైనది అదేవిధంగా కొన్నిచోట్ల నిలిచిపోయిన సీసీ రోడ్లను సంపూర్ణంగా నిర్మించాలని కాలనీ ప్రజలు మంత్రిని కోరారు. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థను వర్షాకాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే డ్రైనేజీలు ప్రారంభించాలని మంత్రి కి డీకే మాదిగ విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్ స్కూళ్లతో పోటీపడిన తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్

## -విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు





గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 29:గద్వాల్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి వెనుకాలనీ పరిధిలోని తెలంగాణ మైనార్టీ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్ 2026 మార్చిలో పదవ తరగతి పరీక్షలు రాయగా బుధవారం 29 తారీకున పదో తరగతి ఫలితాలు తెలపగ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. గర్ల్స్ విద్యార్థులు మొత్తం 70 మంది విద్యార్థులు మొత్తం పరీక్షలకు హాజరైన 70 మంది విద్యార్థుల్లో 70 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించడం విశేషం.ప్రైవేట్ స్కూళ్లతో పోటీపడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ మైనార్టీ రెసిడెన్షియల్ సంస్థ అత్యుత్తమ ఫలితాలు సాధించడం విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఈ స్థాయిలో ఫలితాలు సాధించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్,జి.భావని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రతిభపై గర్వం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

విద్యార్థుల శ్రమ, క్రమశిక్షణ,గురువుల మార్గదర్శకత కలిసివస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయి.మంచి ఫలితాలతో

విజయం సాధించిన విద్యార్థులు

1) సింధుజ 567 /600
2) షేక్ సుహానా 566/600
3) ఎస్.అక్షర 549)600
4) తనిమ్ జుబ్రేహ 548/600
5) జూహ కొనియన్ 543/600
6) చంద్ ఫరిథ 543/600

17 మంది విద్యార్థులు 500 మార్క్స్ క్రాస్ చేశారు.అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# సమర్థ ప్రతిపక్షమే ప్రజా సమస్యలకు పరిష్కారం

## - పట్టణ సమస్యలపై బీఆర్ఎస్ కౌన్సిలర్ల చర్చ

వనపర్తి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి): సమర్థ ప్రతిపక్షం ఉన్నప్పుడే ప్రజల సమస్యలు సమర్థంగా పరిష్కారమవుతాయని మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఆయన ఆదేశాల మేరకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు, సీపీఎం కౌన్సిలర్లతో కలిసి గట్టు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గురువారం జరగనున్న మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ఎజెండా అంశాలను కౌన్సిలర్లకు వివరించిన గట్టు యాదవ్, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, గంధం మదన్, భారతీ ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎర్వ అరుణ శ్రీనివాసులు, స్వాతి హరిబాబు, శంకరమ్మ బాబు నాయక్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, స్టార్ రహీమ్, మంద రాము, ఎస్. రాము పాల్గొన్నారు.



# జటప్రోలు లో తాలుక స్థాయి కబడ్డీ పోటీలు


## ఎస్సై పవన్ కుమార్

**కొల్లాపూర్ ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గంపెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న జటప్రోలు గ్రామం లో తాలుక స్థాయి కబడ్డీ పోటీలను రిబ్బెన కట్ చేసి ప్రారంభించిన పెంట్లవెల్లి మండల ఎస్సై పవన్ కుమార్. మదన వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా తాలూకాస్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ సహాయ సహకారాలతో యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని కాబడి వంటి సాంప్రదాయ క్రీడ మానసిక శారీర క్రీడాలు దృఢత్వానికి తోడు పడతాయని ఆయన పేర్కొన్నారు. ఒకప్పటి జటప్రోలు జాతర తేరు, అంటే అంగరంగ వైభవంగా జరిగేది ఇక్కడికి రెండు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవహేలను తిలకించేవారు. ఇక్కడ మదన వేణుగోపాల స్వామి రథోత్సవం జరిగే కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుముట్టు గ్రామాల ప్రజలు తండాలు తండాలుగా ఎద్దుల బండి సహకారాలతో ఇక్కడికి చేరుకునేవారు అని గ్రామ సర్పంచ్ పద్మ వివరించారు. ఇక్కడి సాంప్రదాయము మదన వేణుగోపాలస్వామి కళ్యాణ జరిగిన బియ్యాన్ని మళ్ళీ పెబ్బేరు మండలం శ్రీరంగపురం గ్రామంలో ఉన్న స్వామి వారికి ఆ బియ్యం చేరేవి అని గ్రామస్తులు వివరించారు. ఏ వస్తువైనా ఎక్కడ చెల్లకపోయినా, జటప్రోలు జాతరలో చెల్లుతుంది అని నమ్మకం పెద్దమనుషులు ఇక్కడ వస్తున్న ఆచారం మానీ చెబుతున్నారు. ఈ సామెత చుట్టుముట్టు పక్కల గ్రామాలకు తెలిసిన సామెత అని గ్రామ ప్రజలు వివరిస్తున్నారు.



# బీచుపల్లి గురుకుల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 29:**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి గురుకుల స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్, బుధవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో 75 మంది పరీక్షకు హాజరు కాగా 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అందులో 551నుండి 600 లోపు 27 మంది విద్యార్థులు,501 నుండి 550 మధ్యలో 38 మంది,450 నుండి 500 మధ్యలో 7,450 మార్కులకు తక్కువగా3 అద్భుతమైన ప్రతిభ కనబరిచిట్లు బీచుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసు తెలియజేశారు. విద్యార్థులకు వారి ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు సహకరించిన సిబ్బందికి ప్రిన్సిపాల్ శ్రీనివాసు అభినందనలు తెలియజేయడం జరిగింది.అందులోవిద్యార్థులు 600 మార్కులకు గాను కోలే అశోక్,పి సాంబశివుడు,ఎస్ స్టీవెన్ సన్,పానుగంటి రిషి,వి తరుణ్ తేజ,ముడావత్ చరణ్,కే అఖిల్ 581,569,569,568,568,566 100% ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన ఫలితాలు సాధించడం జరిగింది ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు ప్రిన్సిపాల్ కు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# బాల్య వివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి

## - చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్.

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఆదేశానుసారం లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ క్యాలెండరు కార్యక్రమంలో భాగంగా నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శనం చేయడం లో భాగంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ శ్రీ.కే.లక్ష్మీపతి గౌడ్ గారు నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్, ఏ.ఎస్.ఐ గారితో బాల్య వివాహాల నిరోధానికి తీసుకుంటున్న చర్యలు బాల కార్మిక వ్యవస్థ గురించి, ఈ మధ్యకాలం లో స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో ఏమైనా సంఘటనలు జరిగిన విషయం గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఎస్.ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ వాళ్ళు తీసుకుంటున్న చర్యల తో ఆయా గ్రామాలలో బాల్య వివాహాలు తగ్గినాయని , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చేపడుతున్న న్యాయ అవగాహన సదస్సులతో జనాలలో చైతన్యం బాగా పెరిగిందని తెలియచేసారు.




# ముగిసిన జనగణన 2027 శిక్షణ



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట గ్రామీణ ప్రాంతము లో జనగణన 2027 కోసం మూడవ విడత ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్ లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నీ సమావేశ మందిరం లో నేడు ముగిసింది. మండల రెవెన్యూ అధికారులు, ఫీల్డ్ ట్రైనర్ లు లక్ష్మయ్య,నర్సప్ప, విశ్వనాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్ వారికి కేటాయించిన నాదీ లో సరయిన సమాచారం సేకరించి మొదటివడతలో ఇండ్ల గుర్తింపు పూర్తిచేయాలని,సమాచారాన్ని పూర్తి గోప్యత పాటించాలని.సూచించారు.అలాగే ఉపాధ్యాయులందరూ సెల్ఫ్ ఎన్యూమరేషన్ తప్పని సరిగా చేసుకోవాలని సూచించారు..

# విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ ఘన విజయం

గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 29:గద్వాల్ పట్టణంలోని భీమ్ నగర్ ప్రాంతంలో ఉన్న విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. పరీక్షలకు హాజరైన మొత్తం 19 మంది విద్యార్థుల్లో 19 మంది ఉత్తీర్ణులు కావడంతో 100 శాతం ఫలితాలు సాధించింది.పాఠశాల విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం,యాజమాన్యం సహకారం కలిసి ఈ విజయాన్ని సాధ్యంచేశాయి.ఈ ఫలితాలతో స్కూల్కు మంచి పేరు ప్రతిష్టలు లభించాయి అని స్కూల్ కరస్పాండెంట్ పత్తి శ్రీధర్, డైరెక్టర్ పత్తి హరిత, ప్రిన్సిపాల్ రతన్ కుమార్ విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల ప్రతిభపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ పత్తి శ్రీధర్, డైరెక్టర్ పత్తి హరిత, ప్రిన్సిపాల్ రతన్ కుమార్ తెలిపారు.

ఫలితాలు సాధించిన విద్యార్థులు 600 మార్కుల గాను

1)ఏ.టి.శశాంక్ 564.
2) కార్తీక్ 555.
3) శివరామకృష్ణ 555.
4)సూర్య ప్రకాశ్ రెడ్డి553.
5) విష్ణుకుమార్ 553.
6) రవి లారా 547.
7) భీమేష్ 527.
8) సింధుజ524.
9) జి.మనీషా 523.
10) వరుణ్ తేజ 499.
11) అంకిత 489.
12) వెంకట రాజశేఖర్ ఆచార్య 479.
13) సందీప్ 476.
14) తేజ 459.
15)ఆకాశ్ 441.
16) గిరివర్ధన్ రెడ్డి 427.
17) శరణ్ 394.
18) మణికంఠ 393.
19) ముకేష్ 375.

వీరంతా విజేతలుగా నిలిచారు.

# అత్యధిక మార్కులు సాధించిన లక్ష్మిమేఘన



కల్వకుర్తి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కల్వకుర్తి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థినీ పాత్లర్ల లక్ష్మీ మేఘన 572 / 600 మార్కులు సాధించడంతో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి విద్యార్థినీ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధనతో విద్యార్థుల కఠరో శ్రమతో అత్యధిక మార్కులు సాధించాడం అభినందనీయం అన్నారు.

# దేవరకద్రలో కాకతీయ మోడల్ స్కూల్ ఘన విజయం

**దేవరకద్ర / మహబూబ్‌నగర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి బ్యూరో):**

పదవ తరగతి ఫలితాల్లో దేవరకద్ర మండలంలోని కాకతీయ మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి సత్తా చాటారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో సుమయ్య 600 మార్కులకు గాను 568 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఈ ఫలితాల్లో 500కు పైగా మార్కులు 21 మంది విద్యార్థులు సాధించడం విశేషం. పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించినట్లు యాజమాన్యం వెల్లడించింది. మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన సుమయ్యను పాఠశాల కరస్పాండెంట్ రాయిరెడ్డి, ప్రిన్సిపల్ ఎలియాస్ కోలా మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రతీ ఏడాది ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించేందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# 100% ఫలితాలతో కోడుగల్ జడ్పీహెచ్ఎస్ విజయం

## –టాపర్ అంబికకు లక్ష్మారెడ్డి సన్మానం
## – ప్రభుత్వ పాఠశాల ప్రతిభకు నిదర్శనం



**జడ్చర్ల, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ):**
జడ్చర్ల మండలంలోని కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శ పాఠశాలగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులను మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అభినందించారు.బుధవారం జడ్చర్లలోని తన నివాసంలో పాఠశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని అంబికను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతుందనడానికి కోడుగల్ పాఠశాల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో బోధన అందించడం, విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా మెరుగైన ఫలితాలు సాధించడం ఆనందదాయకమని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాహెర్, కోడుగల్ యాదయ్య, ఇంతియాజ్ (ఇమ్ము), పిట్టల మురళి, ప్రణిల్, చందర్, శ్రీకాంత్, కరాటే శీను, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్, సుధాకర్ తదితరులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యుల సంఘం ఎన్నికలు విజయ వంతం

## –అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్.రచ్చ రఘు



**నాగర్ కర్నూల్ : 29 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ గుర్తింపు పొందిన సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన జిల్లా ఎన్నికలు ప్రశాంతంగా విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.రమాదేవి,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.ఉషారాణి,రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నరహరి మార్గదర్శకత్వంలోజిల్లా స్థాయి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేష్ గౌడ్ సమర్థంగా నిర్వహించిన ఈ ఎన్నికల్లో జిల్లా
ప్రభుత్వ మెడికల్ కళాశాల,ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి, ఏరియా ఆసుపత్రిలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల,వైద్య విధాన పరిషత్‌కు చెందిన ప్రభుత్వ వైద్యులు కలిపి మొత్తం 70 మంది ఓటర్లలో 60 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.అందులో 2 ఓట్లు చెల్లనివిగా ప్రకటించబడ్డాయి.
ఓట్ల ఫలితాలు:– డా.రచ్చ రఘు కు 31 ఓట్లు
రాగ సమీప ప్రత్యర్థి డాక్టర్ శేఖర్ కు 27 ఓట్లురాగా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్,జనరల్ సర్జన్ ఢ విభాగాధిపతి (నూణ) డాక్టర్.రచ్చ రఘు గెలుపొందారనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్.రాజేష్ గౌడ్ ప్రకటించారు.ఈ సందర్భంగాడాక్టర్ రఘు మాట్లాడుతూ నాపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ
ప్రభుత్వ వైద్యుల హక్కులు,వారి సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని,వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగు పర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని,ఈ ఎన్నికలతో జిల్లా ప్రభుత్వ వైద్యుల ఐక్యత మరింత బలపడటంతో పాటు,సమస్యల పరిష్కారానికి బలమైన వేదిక ఏర్పడిందన్నారు.ఈ అధ్యక్ష పదవిలో రెండు సంవత్సరాలపాటు కొనసాగుతానని,ప్రభుత్వ వైద్యుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తానని అన్నారు

# విద్యాకుసుమాల వికాసం

## –డీఈఓ గోవిందరాజులు కి 'తపస్' సన్మానం
## – పక్కా ప్రణాళికతో పదవ తరగతి ఫలితాల్లో నారాయణపేట జిల్లా ముందడుగు
## – ఉపాధ్యాయుల అంకితభావానికి సెల్యూట్ చేసిన తపస్ నాయకత్వం

నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి
పదవ తరగతి ఫలితాల్లో నారాయణపేట జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి ( డి ఈ ఓ) గోవిందరాజులు గారికి మరియు జిల్లాలోని నిబద్ధత గల ఉపాధ్యాయ బృందానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్), నారాయణపేట ఘనంగా కృతజ్ఞతలు తెలియజేసింది. బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రవి కుమార్ అధ్యక్షతన డీఈఓ గారిని శాలువాతో సత్కరించి, గౌరవపూర్వక చిరు సన్మానం నిర్వహించారు.

ఉపాధ్యాయులే ఈ విజయానికి శిల్పులు

ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ.. "జిల్లా విద్యాశాఖ రూపొందించిన కార్యాచరణను క్షేత్రస్థాయిలో విజయవంతం చేస్తున్నది మన ఉపాధ్యాయులే. సెలవులను సైతం లెక్కచేయకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, బోధనలో కొత్త పుంతలు తొక్కుతున్న ఉపాధ్యాయులందరికీ తపస్ సంఘం తరపున శిరస్సు వంచి అభినందనలు తెలియజేస్తున్నాం. డీఈఓ గారి మార్గదర్శకత్వం మరియు ఉపాధ్యాయుల నిరంతర కృషి కలగలిసి ఈసారి మన జిల్లా పదవ తరగతి ఫలితాల్లో చరిత్ర సృష్టించబోతోంది" అని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దూస సీతారాములు, పటేల్ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిన్న నర్సిములు పాల్గొన్నారు. వీరితో పాటు ఉపాధ్యాయ ప్రతినిధులు వెంకటేష్, అంజయ్య, కృష్ణారెడ్డి, జీహెచ్ఎంలు సురేష్, బాలకృష్ణప్ప మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం మరియు విద్యార్థుల ఉన్నతి కోసం తపస్ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు ఈ సందర్భంగా చాటిచెప్పారు.




# సంధ్యారాణి కృషికి రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య ప్రశంసల వర్షం

## చిన్న గ్రామం నుంచి పెద్ద లక్ష్యం...
## ఎంబిబిఎస్‌లో సత్తా విద్యతో విజయం... సంధ్యారాణి



**చిన్నంబావి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామానికి చెందిన డా. శానమోని సంధ్యారాణి ఎంబీబీఎస్ పట్టా సాధించి గ్రామానికి గర్వకారణంగా
నిలిచారు.తల్లిదండ్రులు శానమోని శ్రీనివాసులు,లక్ష్మీదేవి దంపతుల కుమార్తె.సిద్ధిపేటలోని ఎంబీబీఎస్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె ఈ ప్రతిష్ఠాత్మక పట్టాను పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య సంధ్యారాణికి కృతజ్ఞతలు ,ఆమె కృషిని ప్రశంసించారు. సంధ్యారాణి సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని విద్యార్థులు మరింత కృషి చేసి ఉన్నత ర్యాంకులు సాధించాలని ఆయన సూచించారు.అలాగే ఆడపిల్లలు విద్యలో ముందుకు రావాలని, పేద ప్రజల ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఇంకా ఉన్నత చదువులు పూర్తి చేసి మరిన్ని విజయాలు సాధించాలని సంధ్యారాణికి శుభాకాంక్షలు తెలిపారు.డా. సంధ్యారాణి విజయంతో వెల్టూరు గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు ఆమెను అభినందనలు తెలుపుతూ ,భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా సేవలందించాలని అన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**అచ్చంపేట ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి**
లింగాల మండల కేంద్రంలో ఆయా కాలనీలో ఉన్న రోడ్లపై ప్రజలు చెత్తాచెదారాన్ని వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని లింగాల సర్పంచ్ ఈశ్వరమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లపై చెత్తాచెదారా అని వేసిన వ్యక్తులకు శాఖపరమైన చర్యలను తీసుకుంటూ, ఆ వ్యక్తికి ఐదు వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆయా కాలనీలో చెత్త వ్యక్తులపై సమాచారాన్ని తమకు అందిస్తే వారికి కూడా వెయ్యి రూపాయల అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం వెయ్యకుండా మురుగునీరు నిలువ లేకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. డ్రైనేజీ కాల్వల్లో కూడా చెత్తాచెదారం వెయ్యకుండా, గ్రామపంచాయతీ సిబ్బంది తమ కాలనీలోకి ట్రాక్టర్ను తీసుకువచ్చినప్పుడు అందులో చెత్తను వేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



అచ్చంపేట ఏప్రిల్ 29
(ప్రజా జ్యోతి )
నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రానికి చెందిన ఎద్మ లక్కీయాదవ్ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ నెల 26 వ తేదీన అచ్చంపేట పట్టణంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ పోటీలలో లక్కీ యాదవ్ 300 మీటర్ల పరుగపందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారిణి వచ్చే నెల 17 వ తేదీన మేడ్చల్ జిల్లా,కొల్లూరు లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నట్లు తల్లిదండ్రులు ఎద్మ శ్రీను యాదవ్,సరిత తెలిపారు.క్రీడాకారిణి ప్రస్తుతం అమ్రాబాద్ ప్రోగ్రెసివ్ పాఠశాలలో విద్య నభ్యసిస్తుందని అన్నారు.క్రీడాకారిణి గెలుపు పట్ల గ్రామస్తులు,కుటుంబ సభ్యులు,సీనియర్ క్రీడాకారులు,ప్రిన్సిపల్ అంబికా,ఉపాధ్యాయులు,స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కొల్లాపూర్ నియోజక వర్గం లో వివిధ శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి





**కొల్లాపూర్ ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి**

కొల్లాపూర్ నియోజకవర్గంలో  వివిధ శుభకార్యాలకు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి.కొల్లాపూర్ పట్టణ వాస్తవ్యులు సువర్ణ రామన్ గౌడ్ దంపతులు మరియు సుమలత కురుమయ్య గౌడ్ గార్ల ఆహ్వానం మేరకు లాస్య మరియు నితిన్ కుమార్ ల వివాహానికి హాజరై వధూవరులు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించడం జరిగింది,అనంతరం పెంట్లవెల్లి మండలం తడకల తండా గ్రామ మాజీ సర్పంచ్ భూపతి మరియు పద్మమ్మ దంపతుల ఆహ్వాన మేరకు వారి కుమారుడు పరశురాముడు మరియు శైలజ యొక్క వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం జాలు బావి తండా గ్రామం పబ్బాల పద్మమ్మ మరియు కురుమయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు రాముడు మరియు సరస్వతి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.అనంతరం బొల్లారం గ్రామం కృష్ణయ్య మరియు శ్యామల దంపతుల ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమానికి హాజరై తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది. వల్లభాపురం గ్రామం సంకటి శేషమ్మ కురుమయ్య దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు మౌలాలి మరియు ఉష  వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించడం జరిగింది. దాసర్ల వారి ఆహ్వానం మేరకు సరిత మరియు ఉదయ్ కుమార్ వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించడం జరిగింది. మండలం చింతకుంట గ్రామస్తులు కృష్ణమ్మ మరియు ధర్మయ్య ఆహ్వానం మేరకు వేణుగోపాల్ మరియు పల్లవిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

పాన్ గల్ మండల కేంద్రంలో ముంత పుష్పావతి కృష్ణయ్యల ఆహ్వానం మేరకు వారి కుమారుడు గౌతమ్ యాదవ్ మరియు మంజుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ముష్టిపల్లి వాస్తవ్యులు చింతకింది చిట్టెమ్మ మరియు సింగోటం దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు విద్యాసాగర్ మరియు సుధారాణి వివాహానికి హాజరై వధూవరుల ఆశీర్వదించడం జరిగింది.యాపట్ల గ్రామస్తులు లక్ష్మమ్మ మరియు అక్బర్ గౌడ్ ఆహ్వానం మేరకు వారి కుమారుడు ఆనంద్ గౌడ్ మరియు సబిత వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి ఈదురుగాలకు నష్టపోయిన మామిడి తోట రైతులను ఆదుకోవాలి

**కొల్లాపూర్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో అకాల వర్షాలకు ఈదురు గాలులకు మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామాల పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాల పీర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు ఎదురుగాలులకు రైతుల యొక్క మామిడి తోట లు పూర్తిగా నష్టపోయారని  రైతంగా నీ  రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ ప్రాంతంలో మార్కెట్ లేక మద్దతు ధర లేక మామిడి తోటల రైతులు కనీస ధర కోసం ఎదురు చూస్తుంటే అకాల వర్షాలు వచ్చి రైతులను నిండగా ముంచెత్తావని ఆయన అన్నారు పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇస్తున్నారు తప్ప రైతంగా నీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆయన ఈ సందర్భంగా అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మామిడి తోటల రైతులను ఆదుకోవాలని నష్టపోయిన రైతందానికి నష్టపరిహారం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొల్లాపూర్ ప్రాంతంలో మార్కెట్ సౌకర్యం కల్పించాలి కూడా ఏర్పాటు చేయాలి రాష్ట్ర ప్రభుత్వం మామిడి తోట రైతులకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున



పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని అయిన డిమాండ్ చేశారు లేని యెడల మామిడి తోటలో రైతుల్ని సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు లచ్చమ్మ వెంకటస్వామి చంద్రు బాలయ్య వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

# మే 1న మహబూబ్‌నగర్‌లో భారీ జాబ్ మేళా

## – శిల్పారామంలో 10,000 మందికి అవకాశాలు – పాల్గొననున్న 100కు పైగా కంపెనీలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని పెద్ద చెరువు సమీపంలోని శిల్పారామంలో మే 1న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశు సంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొననున్నారు. బుధవారం శిల్పారామంలో జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇది తెలంగాణలోనే తొలి మెగా జాబ్ మేళా అని తెలిపారు. హైదరాబాద్ నుంచి సుమారు 80 కంపెనీలు, జిల్లాలోని 35 స్థానిక సంస్థలు పాల్గొననున్నాయని, వీటికి దాదాపు 100 నుంచి 120 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10,000 మంది నిరుద్యోగ యువతి యువకులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అభ్యర్థుల నమోదు కోసం 30 కౌంటర్లు ఏర్పాటు చేసి, ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు చెప్పారు.నమోదు అనంతరం అభ్యర్థులను హాల్‌లో కూర్చోబెట్టి, ప్రారంభోత్సవం తర్వాత వివిధ కంపెనీల స్టాళ్ల వద్ద ఇంటర్వ్యూలకు అనుమతిస్తారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అక్కడికక్కడే నియామక పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు.జాబ్ మేళా ఏర్పాట్లలో మున్సిపల్, యువజన, క్రీడలు, విద్య, వైద్య, గ్రామీణాభివృద్ధి, మెప్మ, ఉపాధి కల్పన, పరిశ్రమల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్ ఐ సి ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, వైద్య శాఖ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం యాదయ్య, యువజన క్రీడల అధికారి రాజశేఖర్ రెడ్డి, డీఎంహెచ్ఓ డా. కృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎంఈఓ



**కొల్లాపూర్ ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి**

పదవ తరగతి పరీక్షలు 2026 లో సంవత్సరంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న మండలాలు పెండ్లవెల్లి కొల్లాపూర్ మండలంలో దాదాపు అన్ని పాఠశాలలు 100 % ఉత్తీర్ణత సాధించినవి. అయితే మండలంలోని అత్యధిక మార్కులు సాధించిన కేజీవీబీ కొల్లాపూర్ బి. పూజిత 565 /600 . జడ్పిహెచ్ఎస్ స్కూల్ గర్ల్స్ కొల్లాపూర్ లొ రోస్ని విద్యార్థిని 557. తాంజియా 555. జడ్పీహెచ్ఎస్ కుడికిల్ల గ్రామం లొ సాగది మీనా కుమారి 551. జెడ్ పి హెచ్ ఎస్ నార్లాపూర్ గ్రామంలో యుగంధర్ 543 మార్కులు సాధించారు.అలాగే పెంటెలవెల్లి మండలంలోని అన్ని పాఠశాలలు కూడా 100 % ఉత్తీర్ణత సాధించినది. పెంట్లవెల్లి మండలంలోని కేజీవిబి లొ ఎం శ్రావణి 579, కే మంజుల  567 అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మండల ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు.

## పది ఫలితాల్లో గుడిపల్లి రైతు బిడ్డ ప్రతిభ



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

పదోతరగతి ఫలితాల్లో నాగర్ కర్నూల్ మండలంగుడిపల్లి గ్రామానికి చెందిన చెన్నూరి పర్వతాలుఅనే రైతు కుమారుడు చరణ్ తేజ అద్భుతప్రతిభ కనపర్చి 600 మార్కులకు 518 సాధించిప్రతిభ చాటాడు.కష్టాలను జయంచి సాధించినవిద్యార్థి చరణ్ తేజ ను గ్రామస్తులు కుటుంబ సభ్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## పాక్సో చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

### -అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు




**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్ట్రీట్ ఫుడ్ వెండర్స్ కి,నాదీ× బ్యాంకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అడిసినల్ ఎస్పీ వెంకటేశ్వర్లు పొక్సో చట్టంపై అవగాహనా కల్పించారు.భరోస ఇంచార్జి ఔ× వీణ జెండర్ బేస్డ్ వివక్ష,మహిళల హక్కులు,సమానత్వం గురించి వివరించారు.భరోసా కో-ఆర్డినేటర్ శ్రీలత పొక్సో చట్టం బ్యాడ్ టచ్,సేఫ్టీ గురించి అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో స్ట్రీట్ ఫుడ్ వేండర్స్,నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ,భరోసా సిబ్బంది గాయత్రి,రాధిక, శ్రావణి,తదితరులు పాల్గొన్నారు.



# ఆలిండియా కటిక్ ఫెడరేషన్ నేతలను కలసిన బాలాజీ

**అచ్చంపేట ఏప్రిల్ 29(ప్రజాజ్యోతి)**
ఆలిండియా కటిక్ ఫెడరేషన్ అధ్యక్షుడు నేతిరామ్ టగేలాజీ , న్యూ ఢిల్లీ నగర అధ్యక్షులు రాజేందర్ లను కలిసి న మండికారి బాలాజీ ఆలిండియా కటిక్ ఫెడరేషన్ నేతలు తెలంగాణ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆలిండియా కటిక్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి డబ్బీకార్ శ్రీనివాస్ కార్యదర్శి మండికారి బాలాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉలుకుందకార్ మురళీధర్ ఓబీసీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి మల్లేడి భాగ్యలక్ష్మి మరియు ఇతర సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణలో ఆరెకటికలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొని వచ్చారు. ఎన్నో దశాబ్దాలుగా ఇక్కడ ఆరె కటికలు సమస్యలతో సతమతమవుతూ దుర్భరమైన జీవితం గడుపుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జనగణనలో ఆరె కటికల జనాభాను అత్యంత స్వల్పశీగ చూపెట్టి ఉనికే లేకుండా చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలిండియా అధ్యక్షుడు నేతిరామ్ టగేలా మాట్లాడుతూ దేశంలో ఆరె కటికలందరినీ ఒకే కులము ఒకే రిజర్వేషన్ల క్రింద తీసుకురావాలని కోరారు. దేశశీలో అనేక రాష్ట్రాలలో కటిక్ సమాజ్ పేరిట ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్నా దక్షిణ భారతంలో బీసీలలో ఉన్నందున అన్ని రంగాలలో వెనకబడి పోయారని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా



ఆందోళనలు చేపట్టి ప్రభుత్వం స్పందించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. త్వరలో ఇందుకు సంబంధించిన కార్యాచరణ చేపడతామని తెలిపారు. రాజ్యాధికారం లేకపోతే మరింత వెంకబడిపోతారని టగేలాజీ తెలిపారు. రాష్ట్ర సర్కారు ఆరె కటికల గురించి ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో ఢిల్లీ యువనేత వివేక్ , తెలంగాణ రాష్ట్ర నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగ్ రావు , రాజారామ్ , శ్రీనివాస్ ఉపాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహాసభల కో ఆర్డినేటరుగా బాలాజీ నియామకం

**అచ్చంపేట ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)**
అంతర్జాతీయ సాహిత్య సంస్థ అయిన శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం నగరంలో జూన్ నెలలో 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు జరిగే చారిత్రాత్మకమైన ఈ మహోత్సవ సాహిత్య మహాసభలకు నల్లమల ప్రాంతానికి చెందిన కవి శ్రీ శ్రీ కళావేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మండికారి బాలాజీని కార్యక్రమ కో ఆర్డినేటరుగా నియామకం చేస్తున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ వేదిక ప్రకటించింది. నేడు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు జి ఈశ్వరీ భూషణం నియామక పత్రాన్ని కూడా పంపడం జరిగిందని బాలాజీ స్పష్టం శేశారు. ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ సాహిత్య వేదిక అయిన శ్రీ శ్రీ కళావేదిక వారు ఈ అవకాశం కల్పించినందులకు శ్రీ శ్రీ కళావేదిక సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అంతర్జాతీయ అధ్యక్షులు శ్రీమతి ఈశ్వరీ భూషణం ప్రధాన కార్యదర్శి పార్థసారథి గార్లకు హృదయ పూర్వక ధన్యవాదాలు బాలాజీ తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక నిరంతరం తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నదని బాలాజీ అన్నారు. డాక్టర్



కత్తిమండ ప్రతాప్ గారి సారథ్యంలో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్నారని అన్నారు తెలుగు సాహిత్య సౌరభాలు వెదజల్లే ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు అందరూ పాల్గొనగలరని బాలాజీ కోరారు. ఈ అవకాశాన్ని కవులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి - మంత్రి శ్రీహరి

మాగనూర్ ఏప్రిల్ 29:
గ్రామాలు అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర క్రీడా యువజన, పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య శాఖా మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.బుధవారం మాగనూర్ మండలం చిట్యాల గజరాందొడ్డి వంతెన నిర్మాణం,చెక్ డ్యాం నిర్మాణాలకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీహ రి మాట్లాడుతూ గతంలో మక్తల్ ను ఎవ్వరూ పట్టించు కోలేదన్నారు.రోడ్లు పెద్దగా ఉంటేనే గ్రామాలకు గౌరవంపెరుగు తుందన్నారు.రోడ్ల విస్తరణలో ఇండ్లు కోల్పోతే వారికి ఇండ్లు మంజూరు చేస్తామని హామీనిచ్చారు.మీ సహకారం ఉంటే గ్రామా లను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు.గ్రామాల్లోరాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నా మని గుర్తు చేశారు.గ్రామాలు అభి వృద్ధి చెందితేనే మండలాలు, నియోజకవ ర్గాలు, జిల్లాలు, రాష్ట్రాలు తద్వారా దేశం బాగుపడు తుందని హితవు పలికా రు.మక్తల్ ను ఈ రెండున్నర ఏళ్లలో చాలాఅభివృద్ధి చేశామన్నారు. గ్రామాలను బాగు చేసుకున్న ప్పుడే మనం తెలివిమంతు లము అవుతామని తెలిపా రు.మక్తల్ కు 220 కేవీ సబ్ స్టేషన్ను త్వరలో తీసుకొస్తా మని వెల్లడించారు.మక్తల్ లో రోడ్డు వెడల్పు కు అడ్డమైతే నా ఇల్లు కూల్చమని ఆదే శించానని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మా రెడ్డి మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ శివరాం రెడ్డి గోలపల్లి గ్రామ సర్పంచ్ సూర్యకు మార్, మంథన్ గోడ్ గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస కాలనీ లో ఐక్యతకు నాంది పలికిన హిందూ సమ్మేళనం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ నగరంలోని ఏనుగొండ బస్తీలో హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ మంజుల శ్రీశైలం, 6వ డివిజన్ కార్పొరేటర్ అనుపతి రామస్వామి, 21వ డివిజన్ కార్పొరేటర్ గుండా సంతోష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏనుగొండ బస్తీకి చెందిన పలు కాలనీల వాసులు పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ గుండా సంతోష్ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని పలువురు అభిప్రాయపడ్డారు.



## ఎస్సెస్సీ ఫలితాల్లో మెరిసిన గోరల్ల లాస్య


**- 570 మార్కులతో ప్రతిభ చాటిన విద్యార్థిని**
**- గ్రామంలో వెల్లివిరిసిన ఆనందం**

దేవరకద్ర, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో భూత్పూర్ మండలం కప్పేట గ్రామానికి చెందిన గోరల్ల లాస్య అద్భుత ప్రతిభ కనబరిచింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న లాస్య 600 మార్కులకు గాను 570 మార్కులు సాధించి ప్రశంసలు అందుకుంది. విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను సమర్థంగా అర్థం చేసుకొని, నిరంతర కృషి, ఏకాగ్రతతో లాస్య ఈ విజయాన్ని సాధించిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.



## పది ఫలితాల్లో కొప్పునూర్ రైతు బిడ్డ ప్రతిభ

చిన్నంబావి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)
పదో తరగతి ఫలితాల్లో చిన్నంబావి మండలం మరోసారి ప్రతిభ చాటుకోగా, ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక విజయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న మంగలి శేఖర్, మాధవి దంపతుల కుమార్తె టి. చందన తన కష్టపడి చదివిన ప్రతిఫలాన్ని అద్భుతంగా అందుకుంది.కొప్పునూర్ గ్రామానికి చెందిన చందన, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యాభ్యాసం కొనసాగిస్తూ,తాజాగా వెలువడిన ఫలితాల్లో 600 మార్కులకు గాను 540 మార్కులు సాధించింది. ఈ ఫలితంతో మండలంలో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది.పేదరికం అడ్డంకిగా మారకుండా,తల్లిదండ్రుల కష్టాన్ని ప్రేరణగా తీసుకుని చదువులో రాణించిన చందన, "నా విజయానికి మా అమ్మానాన్నలే ప్రేరణ" అని భావోద్వేగంగా తెలిపింది. భవిష్యత్తులో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ చేసి వ్యవసాయ రంగంలోనే స్థిరపడాలని తన లక్ష్యాన్ని వెల్లడించింది.మండలంలో నమోదైన 99.54 శాతం ఉత్తీర్ణత శాతం చారిత్రాత్మకమైతే, పేదరికాన్ని అధిగమించి చందన సాధించిన విజయం ప్రత్యేక గుర్తింపు పొందింది. ఆమె ప్రతిభను మండల అధికారులు, స్థానిక నాయకులు అభినందించారు. చందన విజయగాథ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.



## అల్వాల్ పాడ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ధరూర్ మండలం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 29:
జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వాల్ పాడు జడ్పీ. హెచ్.ఎస్.పాఠశాలలో విద్యార్థులు ప్రవేటు పాఠశాలను తలదనే నేవిధంగా ప్రభుత్వా పాఠశాలలో తమ చదువు సత్తా ఏమిటో నిరూపించారు విద్యార్థులు. పరీక్షలు రాసిన వారు :29 పాసైన విద్యార్థులు 29 ఉత్తీర్ణత శాతం 100%స్కూల్ టాపర్స్
1)జి.అక్షర డి/ూ రంగారెడ్డి
మార్కులు :546/600
2)పి.కార్తీక్ ఎస్/ూ పి అశోక్
మార్కులు 505/600
3)ఎన్.మేఘన డి/ూ భీమేష్ మార్కులు 504/600
పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి తల్లిదండ్రులు.

